# పిడకల కుచ్చిరి

— బమ్మిడి జగదీశ్వరరావు

"అమ్మా తిండెట్టవే ..." లచ్చి పల్దోము పుల పడేసి, నోరు పుక్కిలించి వచ్చీరావడంతోనే అడిగింది.

"రేతిరి తొరపడాకి అన్నం మిగల్లే ..." మట్టికుండను పొయ్యి బుగ్గితో తోముతూ అంది గరికమ్మ.

"మరి సల్దన్నం తినకుండానా?!" ... అనబోయింది లచ్చి.

"ఈ రోజుకి మరేటీలేదు, నానునాలుగాకులమ్మికొచ్చి బియ్యం ఎసరెక్కిస్తే ఎయ్యాలవుద్దో... ఎల్లమ్మా.. అవతలందరు బక్కలిప్పిన్ను..." తల్లి గరికమ్మ మాటతో లచ్చి పేడతట్ట తలకెత్తుకొని పరుగుతీసింది.

లచ్చికి పధ్నాలుగేళ్లున్నా చూడ్డానికి తొమ్మిదేళ్ళ పిల్లలా కూడా కనిపించదు. తల మీద బతుకు బరువు పడి పిల్లని ఎదగనీయలేదు. ఆ వయసు ఆడపిల్లలు ఎదిగేసి ఎంచక్కా పయ్యాదేసుకొని కంటి ముందు తిరుగుతున్నప్పుడల్లా గరికమ్మ తన కూతురు లచ్చిని తలచుకొని కుమిలిపోతుంది. అంతలోనే "అది పెద్ద దయితే దాన్ని ఒక అయ్య సేతిలో పెట్టాలంటేనో — నోటికి నాలుగు మెతుకులే దొరక్కపోతే నోట్ల కట్టలు ఎలా తేగల్ను...?" అనుకుంటూ అసంతృప్తిలో సంతృప్తి పొందుతుంది.

లచ్చి అనాకారేం కాదు. పుట్టినప్పుడు దానయ్య "గరికీ, ఇది మనింట్ల పుట్టాల్సిన బిడ్డ కాదే... లచ్చిమిదేవిలాగుంది... లచ్చిమి" అంటూ ఎంతో మురిసిపోయాడు. అలాంటిది ఎండలో, వానలో పేడ కళ్లకని తిరిగి తిరిగి నల్లగా కాకిలా తయారయింది. పుట్టిన నాలుగేళ్ళకే తల మీదికి ఎక్కి కూర్చున్న పేడతట్ట ఇంతవరకూ దిగలేదు. దాంతోపాటు తైల సంస్కారమూ లేక రాగి జుట్టుతో అట్టకట్టుకు పోయింది తల. ఇప్పుడు సంవత్సరం దగ్గర్నుంచి తలలో పేః పుళ్ళు తయారయ్యాయి. ఆ పుళ్ళు తల మీద తట్టను భరించలేక చీమూ, రక్తము కక్కుతూనే వుంటాయి.

లచ్చి తట్టతో కళ్ళం మడులు దాటింది. ఎక్కడా బక్కలు అగుపించలేదు. బక్కల గుంటల అలికిడీ లేదు.

అప్పటికే సూర్యుడు ఎర్రబడుతున్నాడు.

"ఎటు తోలుకు పోనారో" స్వగతంగా అనుకుంటూనే అట్నుంచి వస్తున్న దారికాపును అడిగింది లచ్చి.

"ఏటొడ్డున మేపతున్నట్టున్నారే" అన్న మాట విని తట్ట పట్టుకొని పరుగుతీసింది.

లచ్చి కళ్ళు బురదలో పారిపిన మిట్టల్లా వున్నాయి. లంగాఅయితే జారిపోతోంది గుండీల్లేక. ఆగి పిన్నీసు తడుముకుంది. పిన్నీసూ లేదు! తట్టదించి మొల తాడుకు లంగా దోపుకుంది. ఆ మొలతాడు కూడా వదులుగా వుంది. దానికి మరో ముడి వేసి బిగుతుగా కట్టి, ఆలస్యమయినందుకు తనకు తనే తిట్టుకొని, తట్ట తల మీదికి ఎత్తుకొని అడ్డగా పొలాంగుండా పరుగు తీయడం మొదలెట్టింది. కోసేసిన వరిసేవి మొదళ్ళు అరికాలికి మొనలిరిగిపోయిన ముళ్ళలా గుచ్చుకుంటూ పట్టించుకోవడం లేదు.

లచ్చి బక్కల మందను సమీపించింది. అప్పటికే



తోటివాళ్ళైన రమణ, జానకి, సీతాలు... ఇంకా పెంటడు... అంతా తమ తట్టల్ని అంతో, ఇంతో నింపేసుకున్నారు. పేడ లేక తన తట్ట కాళీగా వుండడం చూస్తే అన్నం లేక తన నోటి ముందు కంచం కాళీగా వున్నట్లనిపించింది. పెండలాడే ఈ పనికి వచ్చేముందర అమ్మ తిండిలేక పెట్టలేకపోయి నప్పుడు కూడా ఇంత బాధనిపించలేదు.

"లచ్చీ ఏమే ఇంత ఆలస్సిమైనావు?" తోటి గుంట సీతాలు అడిగింది. లచ్చి తడారిపోతున్న గొంతుతో గుటకలు మింగుతూ వుంటే "రాయే కూర్చో" రమణ మాటతో తోటి పిల్లల గుంపులో కూర్చుంది.

"...అదిగో... అల్లదిగో(రా ఇమానము..." విశ్వబ్రాన్ని చీలుస్తూ — తనే మొదట కనుగొన్నట్టు - ఆకాశాన్ని చూపిస్తూ అన్నాడు పెంటడు. అందరూ ఆకాశం కేసి చూశారు. పక్షి మాదిరి విమానం.

"ఇమానానికి ఇసన కర్రంతేసి రెక్కలుంటా యంత" లక్ష్మము మాటకు "కాదురా మన కళ్ళం మడంత రెక్కలుంటాయట" తన మాటే రైటైనంత బాగా కళ్ళు పెద్దవిచేసి చెప్పింది జానకి.

చెట్టుకింద ఒంటిగా కూర్చున్న ఓ పశువులకాపరి "ఒరేయ్ గుంటలూ ఆ కర్రి గేద కదేసింది" అరిచాడు. లచ్చి, రమణ, జానకి, సీతాలు, లక్ష్మము అంతా అటుచూశారు. వత్తినే ఆలా పిలిచి, వాళ్ళ పరిగెత్తడాలు... పడిపోవడం... చూసి ఏడుస్తుంటే వాడికి సరదా. కాని ఈసారి నిజంగా కర్రి గేదె ముడ్డెత్తుతోంది. అంతే... 'ఎవరికా పేడకడి దొరుకు తుందో'నని గుండెలు కొట్టుకుంటుంటె అంతా పరిగెట్టారు. లచ్చి అలసిపోయి తల గోక్కుంటూ వెనకపడింది. లక్ష్మము గట్టు తగిలి పడిపోయాడు. లేచి దులుపుకొని గీరుకున్నచోట వుమ్ము తడి రాస్తు న్నాడు. రమణ, సీతాలు ఇద్దరూ ముందొచ్చారు! ఒకేసారి వచ్చారు!

## చర్చిల్ హాస్యం

ఓసారి చర్చిల్ విందులో పాల్గొని, భోజనం చేయగానే చేతి రుమాలు టేబుల్ మీదనే వదిలి హోరుకడుక్కు రావటానికి వెళ్ళాడు. అతని పక్కనేవున్న పెద్దమనిషి ఒకతను ఆ రుమాలు మీద త్వరత్వరగా ఓ గాడిద తల చిత్రించి గప్‌చుప్‌గా కూర్చు న్నాడు. చర్చిల్ తిరిగి వస్తూనే అది చూసి "నా రుమాలుతో ఎవరు మొఖం తుడుచుకు న్నారో చెప్పండి!" అన్నాడు చిరునవ్వుతో.

—దేవులపల్లి మధు

"నాను ముందల..."

"లేదు... నానే ముందల"

"ఈ కడి నాదే..."

"కాదు.. నాదే.." రమణ, సీతాలు వాదులాడు కుంటూ పేడని అటుఇటూ లాక్కుంటూ పోట్లా టకు దిగారు.

"మాయమ్మకి సెప్తాను"

"సెప్పు... ఎవుడికి భయ్యం"

"కదెత్తుకెళ్ళు సెప్పతాను"

కడి ముట్టింది సీతాలు, రమణ ఇటు లాగింది. అంతే.. ఇద్దరూ పేడను వదిలి ఒకళ్ళ మీద ఒకళ్ళు పడ్డారు. మిగతా వాళ్ళంతా చుట్టూ చేరారు.

లక్ష్మముకు తగిలిన దెబ్బలుకి... గీరుకుపోయిన చోట ఊదుకుంటున్నా కళ్ళంట నీళ్ళు తిరుగు తున్నాయి. సీతాలు, రమణ కాస్సేపు పోట్లాడి... అలసి, దాదాపు ఏడ్చేస్తున్నట్లుగా తమ వైపు చూస్తున్న లక్ష్మము వైపు చూపు క్షణం కాలం మరల్చారు. అప్పుడే జానకంది "నీకూ కాదు, నీకూ కాదు ఆ పేడ లచ్చికొగ్గేయండి" రమణ, సీతాలు ఒకరి మొఖం మరొకరు చూసుకున్నారు.

"అవునే లచ్చిమికి ఒక పేడకడీ దొరకలే... అలమ్మ దాన్ని తిడుతుందేమో !?... మనకి రెండేసి కళ్ళయినా దొరికినాయి" లక్ష్మము అని దెబ్బల్ని ఊదుకున్నాడు.

"అవునే, లచ్చికిచ్చేయండే" జానకి మళ్ళీ అంది.

రమణ, సీతాలు క్షణ కాలం ఒకళ్ళ నొకళ్ళు చూసుకున్నారు. రమణ లచ్చి చేతిలోని తట్టందు కుంటె సీతాలు ఇంతవరకు దెబ్బలాడుకున్న కడి (పేడముద్ద)ని తీసి అందులో వేసింది.

ఎవరికి వారే గెలిచినట్టు అందరూ ఆనందపడి 'ఒకే జట్టు' అంటూ నేస్తాలయిపోయారు.

"ఓలచ్చీ... ఆ కర్రి గేద అల్లాడేవు ఎళ్ళిపోతంది ... అదిగదిగో దాన్ని తిప్పకురామి... బేగెల్లే గుంట కానా" పశువుల కాపరి కేకతో లచ్చి తుళుక్కుమని కూర్చున్న చోటు నుంచి లేచి వెదుర్రువ్వ అందు కొని, లంగా ఎగేసుకొని పరుగుతీసింది.

తనను సమీపిస్తున్న లచ్చిని చూసి గేదె నడవడం మాని పరుగుతీస్తోంది. లచ్చి వెంటపడుతూనే తలను గోక్కుంటూ, తిట్టుకుంటూ 'ముష్టిముండ గేది ఇలాగ సాదిస్తందేమి...?? అయినా కంబార్లు (పాలేర్లు) ఆళ్ళ పశువులు తిప్పడం మాని, మాలాటి గుంటల్ని తిప్పతారు. అలాగన్నీ తిరక్కపోతే? ... పేడకళ్ళు పడితే చెప్పరు సరిగదా తమకు దక్కకుండా చేస్తారు' అన్న భయంతో అణువణువు కంపించింది.

లచ్చి కర్రిగేదెకు ఎదురెళ్ళి నిల్చుంది. గేదె కొమ్ము విసిరింది. లచ్చి ముందు కొంచెం తుళుక్కు పడినా వెదురు రువ్వతో దాని ముఖాన ఫెడీమని కొట్టింది. దాంతో కర్రిగేద వెనక్కి తిరిగింది. మరో దెబ్బ వీపు మీద... పరిగెడుతూ మందలోకొచ్చింది గేదె. లచ్చిమాత్రం పరిగెత్తలేక అలసిపోయి నెమ్మ దిగా వచ్చి తోటి గుంటల పక్కనే కూర్చుంది.

"సద్దన్నం తినలేదేటి?" అడిగాడు లక్ష్మము.





## హీరో వెర్సస్ మాజీ హీరోయిన్

రజనీకాంత్‌కు తమిళనాడులోవున్న ఫాలోయింగ్ చూస్తూంటే — జయలలిత తర్వాత సి.ఎం. అవుతారని చాలా మంది అభిప్రాయ పడు తున్నారు. ఈ మధ్య జరిగిన ఓ సంఘటన... జయలలిత, రజనీకాంత్‌ల యిళ్ళు పోయెస్ గార్డెన్‌లో ఒకే చోట వున్నాయి. మధ్యాహ్నం సమయంలో జయలలిత సెక్రెటేరియట్ నుంచి యింటికి తిరిగి వచ్చే సమయానికి పావుగంట ముందే పోలీసులు ఆ రోడ్‌లోకి ఎవరినీ వెళ్ళ నివ్వకుండా ట్రాఫిక్ బంద్ చేస్తారు. ఇటీవల ఓ రోజు అదే సమయానికి రజనీకాంత్ షూటింగ్ నుంచి యింటికి తిరిగి వచ్చారు. కాని పోలీసులు ఆ రోడ్‌లోకి ఆయనను అనుమతించలేదు. రజనీకి, పోలీసులకు కాసేపు వాగ్వివాదం జరిగింది. వెంటనే రజనీకాంత్ కారు దిగి బాయ్‌నెట్ మీద కూర్చున్నారు. అంతే! నిమిషంలో రోడ్ మీద వేలాది మంది జనం పోగయ్యారు. వాళ్ళను కంట్రోల్ చేయడం పోలీసుల వల్ల కాలేదు. అవతల సి.ఎం. వచ్చే టైమైంది. చివరకు గత్యంతరం లేక పోలీసులు చేతులెత్తి నమస్కరించి, రజనీకి దారి వదిలారు. అభిమానులంతా రజనీ వాళ్గే (రజనీ వర్థిల్లాలి) అనే నినాదాలు చేశారు.

—జగదీష్‌బాబు

"తిన్నా(నా" అబద్దం వుమ్ములా మింగేస్తూ అంది లచ్చి.

పేకాటయి పోయిందేమో బక్కల గుంటలు ముక్కలు జేబుల్లో సర్దేసుకొని మందను ఏటి వైపు తిప్పారు. తట్టలు పట్టుకొని వెనకాల పడ్డారు పేడకళ్ళ గుంటలు.

మందంతా నడుస్తూ వుంటె ఒక గేదె నడవ కుండా నిలబడి తోకెత్తింది. అందరి కళ్ళూ ఆశగా మూశాయి. గేదె కూడా తోకెత్తి ముడ్డి పెద్దది చేస్తూ కదుపుతుంటె ఆగలేక లక్షుము పరుగున వెళ్ళి దాని ముడ్డి దగ్గర తట్ట పెట్టాడు. అది చిరికేసినట్టుగా కొద్దిగ కడి వేసి ఉచ్చ మా(త్రం ధారగా ఆపి ఆపి పోస్తూ వుంది. తట్టను వెనక్కి లాక్కున్నాడు లక్షుము. గేదకు ఏమి రోగమొచ్చిందో దాని పేడ మా(త్రం పు(రుగా వుండి విపరీతమైన కంపు కొడు తోంది.

గేదెలన్నీ నీట్లోకి దిగాయి. ఏటొడ్డున తువ్వాళ్ళు, తట్టలూ పడేసి అంతా నీళ్ళలోకి దిగారు. ఇన్నాళ్ళాగ ఈత కొట్టడానికి, బుడక పెట్టడానికి సరిపోయేటన్ని నీళ్ళు లేవు. అడుగున ఇసుక కనిపిస్తోంది. బక్కలు కడిగిన చోట పల్లంగా వుంది. పశువుల కాపర్లు గడ్డి బిండలు పట్టుకొని ఒళ్ళు తోమి గేదెల్ని కడుగు తున్నారు. మరోపక్క మిగతా వోళ్ళంతా స్నానాలు చేస్తుంటె ఎప్పుడొచ్చాడో పెంటడు దబీ మని నీట్లోకి గెంతీ గెంతడంతోనే నీటి అడుగున వున్న ఇసుక వీపుకు తగిలి నడుము కలుక్కుమంది. లక్షుము కాళ్ళూ చేతులు కడుగుకున్నాడే కాని దెబ్బలు మంట పెడతాయని నీట్లోకి దిగలేదు.

ఇంతలో ఓ గేదె నీటిలోనే పేడకడేసింది. నీటి వాలుకి పేడ నీళ్ళలో కలసి కొట్టుకుపోతుంటె వాళ్ళ మనసులు నొప్పి పెట్టాయి. గేదెను తిట్టుకున్నారు.

పశువుల స్నానాలయి ఊర్లోకి నడుస్తుంటె వాటి వెనకనే కాపర్లు, పేడకళ్ళ గుంటలూ.

లచ్చి ఇల్లు చేరింది.

సూర్యుడు నడినెత్తికొచ్చినా తల్లి ఇంకా ఇంటికి రాకపోవడంతో నిరుత్సాహంగా తట్ట దించి ఆకలితో అలాగే గడపలో కూర్చుండిపోయింది లచ్చి.

అప్పడే వచ్చింది గరికమ్మ. రావడంతోనే "ఔనే లచ్చీ ఇయ్యాలయిపోయిందీ, పొద్దుట సర్దికూడయినా తినలేదు. ఆకలితోటి అలక్కాకున్న బదులు పొయ్యేత్తిరించరాదే...' అన్న తల్లి మాటతో లచ్చి లేచి తలుపులు తీసింది. వన్నాట్లో మూడు రాళ్ళు పొయ్యిలా పేర్చింది.

గరికమ్మ తను కట్టుకొచ్చిన బియ్యపు గింజల్ని కొంగులోంచి చేటలోకి జారవిడిచింది. "బుట్టడు బలుసు కూర తీసుకెళ్ళి రెండూర్లు తిరిగమ్మితే సేటనిండయినా రాలేదు బియ్యం...' స్వగతంగా పైకే నొచ్చుకుంది.

లచ్చి పిడకను నాలుగు ముక్కలు చేసి ఒక ముక్క మీద సమురుపోసి అగ్గిపుల్ల తీసింది. ఎండిన నువ్వు గడ్డికాడలు రెండు పెట్టి ఎత్తిరినాక, పిడకలతో మంటను మూసింది. ఎండిన పిడకలవడంవల్ల పొయ్యి రాజుకుంది. నానబెట్టిన సోడిపిండిని కలిపి మరుగుతున్న తరవానీ దాకలో పోసి, క(ర గరిటతో కలియబెట్టింది లచ్చి. గరికమ్మ నూకలు తెచ్చి ఎసరుమరిగాక పోసింది. పొయ్యి మీదున్న నూకలంబలి మూసి నోరూరింది లచ్చికి. వేగరం ఉడికిపోవాలన్న తొందరలో పిడక మరోటి ముక్కలుచేసి పెట్టింది. అంతే... గరికమ్మ రివ్వున లేచి "పిడకలేనికలగ పొయ్యిలో దోపుతున్నావు? ఆ నువ్వుగడ్డి, వరిగడ్డి... ఆ ఆకులు కళ్ళమూడ్చి తెచ్చినాను గదా అవో... పెట్టు... పిడకలొద్దు" చెప్పింది. "పిడకలమ్మితె రొండు డబ్బులు దొరుకుతాయని పొయ్యిలోకి పిడక పెట్టినా అమ్మ బాధపడుతుందని' అర్థం చేసుకుంది లచ్చి. కుట్టుపుల్లతో కుట్టు (వంట చెరుకు కాల్చాక పడిన బూడిద) ఎగదోసి పొయ్యి మరో ద్వారం నుండి లాగి ఎండిన ఆకులు, గడ్డి పొయ్యిలో పెట్టింది లచ్చి. 'అయినా బోగి పండక్కి మా(త్రం పెద్ద పిడకల దండ కాల్చుకోనిస్తుంది' అనుకుంది.

గరికమ్మ బలుసాకులమ్మగా వచ్చిన బియ్యాన్ని సిలవరి బిందెలో దాచింది. లచ్చి పొయ్యి వేడికి, ఎండవేడికి చెమటలు కక్కుతుంటె గరికమ్మ కూతుర్ని అక్కడ్నుంచి లేపి తను కూర్చుంది.

"అమ్మా అయ్యెప్పడొస్తాడు" లచ్చి తల్లి కళ్ళలోకి మూస్తూ అడిగింది.

"ఈ రెండు మూడు దినాల్లో రావచ్చును" భర్త వస్తాడన్న వెలుగు గరికమ్మ కళ్ళలో.

"మళ్ళీ అయ్యను కొట్టి పోలీసులు జైల్లో ఎయ్యరుగా..." బెంగగా అడిగింది లచ్చి. కాని గరికమ్మ సమాధానమివ్వలేదు. అలాగని లచ్చి మళ్ళీ పెదవి విప్పలేదు. 'మళ్ళీ అడిగితే అమ్మ ఏడుస్తుందని' ఏమీ అనలేదు లచ్చి.

పొయ్యిమీద అంబలి కుండ కుతకుతలాడుతోంది. అగ్గి సెగ బుగ బుగ మంటోంది. బతుకులో వున్న రాపిడి... రాట్నం తిరిగినట్టుగ గరికమ్మ మొగుడు తవుడు మెదిలాడు. ఇరవై రెండేళ్ళ (కితం భూమి పోరాటం జరిగితె- అందరితో పాటే ఎకరా సెకరా తవుడుకీ దొరికింది. అంతలోనే సర్కారోళ్ళు భూమిని రక్తమయం చేసి... భూములు తీసుకొని, అడిగితే జైళ్ళో పెట్టారు. దాంతోపాటు వున్న సొంత భూములూ పోయాయి. అరకదున్నే రైతు సేతులకి బేడీలు పడ్డాయి. అప్పటికి తవుడు వయసు ఇరవై ఏళ్ళేగాని జైలుకెళ్ళి వచ్చేసరికి ఇరవై ఏడేళ్ళయ్యాయి. తిండానికి తిండిలేపోయినా పంచుకోడానికి మనిషుంటుందని గరికమ్మతో పెళ్ళి జరిపించారు. రెక్కలు ముక్కలు చేసుకొని గూడు, పొట్ట నిలేసుకున్నారు. తరువాత ఈ పది సంవత్సరాలలో మళ్ళీ అడవులు అంటుకున్నాయి. సర్కారుకంటె సంఘపోళ్ళు అందుబాటులో వుండడం... కష్టం సుఖం మాడ్డంతో తవుడు అటువైపే చేరాడు. పోయిన తన భూమి కనీసం తనకు దక్కుతుందని ఎంతో ఆశపడ్డాడు. సంఘపోళ్ళు వస్తే తను కున్నదాంట్లో కొంతపెట్టి తన గూటిలో చోటిచ్చాడు. రెండేళ్ళ (కితమే సర్కారు పంపిన బెటాలియన్లు ఊరుమీద... తరువాత ఇంటిమీద పడి... ఆ తర్వాత జైళ్ళోకి తోసింది. చచ్చిపోకుండా జైలుకెళ్ళినందుకు సంతోషించింది గరికమ్మ. తవుడి మిత్తనోరి బాబయిన సన్నిబాబు చెప్పాడు... "తవుడు రెండు మూడు దినాల్లో ఊర్లోకి వస్తండని..."

"అమ్మా... అంబలి మాడిపోతందే..." కూతురు లచ్చి కుదుపుతో గరికమ్మ లోకానికొచ్చి అంబలి దాక పొయ్యిమీది నుంచి దించింది. పొయ్యార్పేసింది. అంబలి దాకతో వన్నాట్లోనుంచి ఇంట్లోకి తెచ్చి గరికమ్మ కూర్చుంది. మనసు మనసులో లేదు. లచ్చి రెండు కంచాల్లో అంబలి పోసి చల్లారబెట్టింది. గరికమ్మ - కూతురు ఆకలికి తాల్లేకపోవడం మూసి గూట్లో దాచిన బెల్లం ముక్క

## (పముఖుల ఛలోక్తులు

ఒకసారి బెంగుళూరు నాగరత్నం బెజవాడలో వేంకటరెడ్డిగారి ఇంటి ముందు సంగీత కచేరీ చేసింది. నాగరత్నం సంగీత శాస్త్రంలో నిధి. కవనం చెప్పగల సమర్థురాలు. దానికి తోడు మంచి రసికురాలు కూడా. అప్పడు తిరుపతి వేంకట కవులలో ఒకరైన వేంకట శాస్త్రిగారు బెజవాడలో నివసిస్తున్నారు. ఆ సభకు ఆహ్వానితులైన పండిత (పముఖులలో వేంకట శాస్త్రిగారు అగ్రగణ్యులు. గాయకురాలు "నగుమోము గనలేని" కృతి అత్యద్భుతంగా గానం చేసింది. స్వరకల్పన చేసింది. రాగ మాలపించింది. అది గంధర్వగానం. సభికులందరూ ముగ్ధులయ్యారు. వేంకట శాస్త్రిగారు అభినందన పూర్వకంగా (పసంగిస్తూ "నాకు, నాగరత్నమునకు అవినాభావ సంబంధం. మేమిద్దరం కలవని చోటంటూ లేదు" అన్నారు. ఆ మాటలకు సభలోని వారందరూ విరగబడి గొల్లున నవ్విరి. తరువాత "సంగీత సాహిత్యాలు వాణికి చనుదోయి" అంటూ సమర్థించి ఒక గీతపద్యం చెప్పారు. సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

సేకరణ:

— భమిడిపాటి వెంకటేశ్వరరావు

తీసి 'నంచుకో'మని ఇచ్చింది. లచ్చి ఊదుకుంటూ అంబలి తింటూ తల్లినీ తినమని- పిడకలు సర్దాలని పని గుర్తుచేసింది. గరికమ్మ రెండు గుక్కళ్ళు జుర్రింది. వేడి అంబలికి చెయ్యి మండుతోంది. పైగా అరచేతి నిండా బలుసుముళ్ళు గుచ్చుకొని గాయాలే... అంబలి తినడం అయ్యాక,కంచంకి చెయ్యి వూర్చబోతే చేయి కరాల్ మంది. తెల్లని అరచేతిలో నల్లని ముళ్ళ మొనలు కనిపిస్తున్నాయి. ఆ ముళ్ళతోబాటు చెట్లూ... వర్షాకాలమయితే ఆకులు తొడుక్కున్న బలుసు పొదలు... ఎండాకాలంలో ఆకుల్లేక... బతుకే లేక ఎండి ముళ్ళ కంపయి తిండికి కాక ఎలువుకి పనికిరావడం... చూస్తే - బలుసు సెట్టుకీ తన బతుక్కీ ఎక్కడో సంబంధమున్నట్టనిపించింది గరికమ్మకి.

మూతి తడే ఆరలేదు తల్లి కూతుర్లిద్దరూ పేడతట్టలు తీసుకొని కళ్ళం మడికేసి నడిచారు. పేడపోగు మీద కప్పిన గడ్డి తీసి పేడ సరిగ్గా వున్నట్టూ... ఎవ్వరూ తీసుకుపోలేదు కదా?! స్థిమితపడి, తెచ్చిన పేడ దాని మీద నంపారు. లచ్చి పేడని-మట్టిని కుమ్మినట్టు అటూ ఇటూ కుమ్మింది. డబ్బాతో నీళ్ళు మోసి అందులో సరిపోయేట్టుగా నంపింది గరికమ్మ. లచ్చి కాళ్ళు కడుక్కొని పేడ వుండలు చుట్టడం చేస్తూ వుంటే- గరికమ్మ రొట్టెల్లా ఆ ముద్దల్ని తపడతపడ మంటూ అరచేతులతో కొట్టి పిడకల్ని చేసింది. ఆ పని అయ్యేసరికి పొద్దోయింది.

అక్కడికి రెండు నాళ్ళుపోయాక పిడకలు తిరగేసింది గరికమ్మ. ఎండకు బాగానే ఎండిపోయాయి కాని పచ్చప్పుడే పిల్లలు మట్టేసినట్టు న్నారు.. కొన్ని పిడకలు నేలను అంటుకుపోగా మరికొన్ని ఆకారాన్ని కోల్పోయాయి. అలా ఎండబెట్టిన పిడకల్ని ఎప్పటిలాగే తల్లీకూతుర్లిద్దరూ కలిపి కుచ్చరి (పేర్చడం) చేసారు. వర్షమేదీ రాకుండా గడ్డీ, గోనెలు కప్పారు. 'ఈ కళ్ళంలో ఎవులేయాలప్పుడు పిండకలెత్తుకుపోతారో?! ఇంటి దగ్గర గోడకు పెడదామంటే సుభద్రమ్మ మట్టిగోడ పడిపోతుందని దెబ్బలాడుతుంది. ఇంత కష్టమూ, బెంగాపడితే రూపాయికి నాలుగు పుంజాలు... అంటే పదహారు పిడకలు. చావులప్పుడూ, పెళ్ళిళ్ళప్పుడూ తప్ప ఎవ్వరూ పిడకలు కొనరు. కొన్నా, బేరాలాడతారు. ఎన్నో ఆలోచనలతో- ఆధారం కాకపోయినా దారప్పోగంత సాయమయినా చెయ్యగలదని, పిడక కుచ్చిరి మీద ఎన్నో ఆశలు పెట్టుకుంది గరికమ్మ. లచ్చికి కూడా పిడకల కుచ్చెర్ని చూస్తే బంగారం పోగు పెట్టినంత సంబరంగా వుంటు ంది.

'కాని ఊరోళ్ళకి కళ్ళగ్గసమని... పశువుల్లేపోయినా పిడకల కుచ్చిరుందని ఊసులాడుకుంటారని' గరికమ్మకు తన శ్రమ మీద తనకీ భయమే. అయినా పెద్ద రైతులు, దొరోరూ అంతా పేడని వాళ్ళ కంబార్లకే ఎత్తుకెళ్ళనివ్వరు. పొలాన పడేస్తే గత్తమ (ఎరువు) వుతాదంటారు. గోబర్‌గ్యాస్ ప్లాంటు వచ్చాక పేడ దొరకడం మరీ కష్టమయిపోయింది.

అయితే దొరోరి గోబర్ గ్యాస్ ప్లాంటుకేదో రోగమొచ్చి సమయానికి స్టవ్ పనిచేయకపోవడం... అటు చూస్తే పెళ్ళి భోజనాల కుండలు, పోనీ ఏ చెట్టో అప్పటికప్పుడు నరుకుదామన్నా సమయంతో పాటు ఎండు కలపా లేదు. గరికమ్మ పిడకల కుచ్చిరి అందరి కళ్ళలోనూ పడింది.

దొరోరు కంబార్లని పంపించాడు.

"నంద పిడక ఆర్రూపాయలు" చెప్పింది గరికమ్మ.

"ఆరో... నూరో అవతల దొరోరి కూతురు పెళ్ళి... భోజీ ఆగిపోడాకీల్లేదన్నారు" దొర మాటగా చెప్పారు కంబార్లు.

కుందనపు బొమ్మలా నిలువెత్తు పిడకల కుచ్చిరి పల్లకీ ఎక్కినట్టు కావిడి ఎక్కింది. డబ్బులుకోసం అడగబోయింది గరికమ్మ. "దొర నీలాగ లేకి బికారోడుకాదే. తిసీసి ఏరిగీడానికి" కంబార్లాడుతున్నా అదీ దొరోరిమాటే! ఎందుకో పిడకల కుచ్చిరి కావిడెలెక్కి కదులుతుంటె... కన్నకూతుర్ని పంపించినంత కలవరంతో బాధపడిపోయింది గరికమ్మ.

ప్రెసిడెంటుగిరీ కూడా వున్న దొరోరికి వందిమాగధుల జనంకింక లెక్కేముంది. ఆ రాత్రికి భోజనాలకై గరికమ్మ పిడకల కుచ్చిరి కొలిమయ్యింది.

అక్కడికి వారం పొద్దు గడిచింది.

లచ్చి వళ్ళు పెనంలా సుర్రున కాలిపోతోంది. పిల్లదాని జ్వరం చూసి సత్తెమ్మ కలవరపడింది. డాక్టరుబాబుకి చూపించాలన్నా డబ్బులవసరమై దొరోరి దగ్గరికి పరుగుతీసింది. దొరోరి ఆడమనిషి నాల్రోజులు పోయాక కలవమంది.

"అదేటమ్మగోరు మొన్నొస్తే లచ్చోరం మన్నావు... నిన్న దీపాలు ముట్టించీసినామన్నావు. ఇయ్యాల నాల్రోజులు పోనీమంటున్నావు... ఇలగ తిప్పడం బాగోలేదు..." గరికమ్మ మాటకు ఆవిడకు రోషమొచ్చి "పిడకలు పేడతోటి సేసినా బంగారంతో సేసినట్టు పీక మీద కూకున్నావే" గదమాయించింది.

"ఆ పిడకలెనక బంగారం కంటె విలువున్న మా కష్టం వుందమ్మా... పిల్లకి బాగోలేదు. డాకటేరు దగ్గరికి తీసుకెళ్ళాల..." వేడుకుంది గరికమ్మ. పక్కనే సిగిడీ మీద కుర్చీలో పేపరు చదువుకుంటున్నాడు దొర.

"నాల్రోజులాగి రమ్మన్నానా" కసురుకుంది యజమానురాలు.

"ముష్టికొచ్చినట్టు మాటాడుతాదేటమ్మా... నా డబ్బులు నాకియ్యడానికి" గరికమ్మ గొంతు పెద్దదైంది.

అంతవరకు పేపర్లో వుంచిన దొర తల ఎత్తి "మాటలు తిన్నగరావే... అయినా నీకు పేడెక్కడిదే? ఈ వూర్లోట పశువుల మందలో సగం నావే... నీకొక్క పశువుందే? పేడా నీది కాదు... పిడకా నీది కాదు ఎళ్ళు" కోపంగా అన్నాడు.

"డబ్బులివ్వక పోతే తినేండి... ఎవులో వస్తే కాల్చడాకి పిడకలిచ్చాననుకుంటా" అనేసింది గరికమ్మ. అప్పడే కంబారి పశువుల్ని తోలుకొచ్చి సాలలో కడుతున్నాడు. దొర వాడ్ని చూసి "ఒరేయ్ అంజీ! ఈ లంజి-కూతురు పేడకళ్ళకొచ్చినా... ఒక్క కడి తీస్కెళ్ళడాకీళ్ళేదు. అసలు మన పశువులేసిన పేడకళ్ళు మన పొలంలో పడిన పేడకళ్ళు ఎవులెత్తికెళ్ళడాకి వీళ్ళేదు... ఎత్తికెళ్ళనివ్వకు... నువ్వే ఆ పేడకళ్ళన్నీ పోగెట్టు... ఆ..." ఆజ్ఞాపించాడు.

"అలాగే సెయ్యి బాబు... అందరి పొలాల్నీ, జీవాల్నీ కూడెట్టుకున్నావు... ఇప్పుడు పేడా కూడెట్టుకో... పేడ కూడెట్టమని కంబారి ననగలవుగాని, పశువుని పేడెయ్యద్దని అనాలేవు... అది జరగా జరగదు..." రక్తం కాగుతుంటె అని గరికమ్మ అక్కడి నుండి అడుగులేసింది.

పిల్లదాని వళ్ళు కాలుతోంది.

'ఇన్ని జరిగినా దీని టెక్కు తగ్గలేదుకదా' అనుకున్నాడు దొర. ★

## భరాగో ఛలోక్తులు

* ప్రముఖ రచయిత శ్రీ భరాగో సంగీత ప్రియుడనీ, అందులోనూ సైగల్ అభిమాని అని తెల్సిన అతని మిత్రులు కొందరు 'విశాఖ సాహితి పిక్నిక్'లో ఆయన్ను సైగల్ పాటలు పాడమని బలవంతం చేశారు.

ఆయనందుకు ఒప్పుకోక పోవడంతో కొంత మంది "సైగలు - సైగలు" అని ఆయనను చూసి గొడవ చేశారు. అప్పుడు శ్రీ భరాగో లేచి "సైగలు చేసే వయసుదాటిపోయింది నాకు. దయచేసి నన్ను ఇప్పుడు ఇబ్బంది పెట్టకండి" అని చక్కా కూర్చున్నారు.

* ఆదూరి వెంకట సీతారామమూర్తి ఒకసారి భరాగో రూంకి వెళ్ళి గోడకున్న ఓ గ్రూప్ ఫోటో చూసి "ఫోటో గ్రాఫరెవడోగాని సరిగా తీయలేదు. బుర్రలన్నీ చిన్నవిగానూ, బేక్ గ్రౌండ్ పెద్దదిగానూ తీశాడు" అన్నార్ట.

దానికి భరాగో "ఫోటో గ్రాఫర్నేం అనకండి. అందులో ఎవరి బుర్రలూ పెద్దవి కావు" అన్నారు.

\- బద్దిగం పాండు రంగారెడ్డి, కరీంనగర్